ప్రముఖ మాస పత్రిక
భారతి
(ప్రతినెల తప్పక చదవండి)

విజయవాడ
శనివారం
25—8—'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

కంపుటం: 60
సంచిక: 142
ప్రతులు వెల: 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

ఆంధ్రపత్రిక చందా వివరాలు
(ఆదివారం సంచికతో సహా)

	విజయవాడద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సరం చందా	58—00	66—00
అర్ధ సంవత్సరం చందా	29—00	33—00
3 నెలల చందా	14—50	16—50
నెల చందా	4—88	5—60

గమనిక :—నమూనా కొరకు ఇల్లందు వారికి పై చందా రేట్లు వర్తించవు.

అధికధరలకూ, ప్రభుత్వనిర్లక్ష్యానికీ నిరసనగా రాష్ట్రమంతటా బంద్

సామాన్యజనుల దైనందిన జీవనాన్ని దుర్భరం, దుర్భరం చేస్తున్న నిత్యావసర వస్తువుల అధిక ధరలకూ, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికీ నేడు ఆంధ్ర ప్రజానీకం పెద్ద గొంతెత్తిన తన నిరసనను వ్యక్తం చేసింది.

అఖిలపక్ష ధరల పెరుగుదల నిరోధక సంఘం పిలుపుపై రాష్ట్ర వ్యాప్తమైన బంద్ రూపాన ఈ నిరసన వెల్లడి అయింది.

హైదరాబాద్, ఆగస్టు 24: అఖిలపక్ష ధరల పెరుగుదల నిరోధక సంఘం పిలుపుపై నిర్వహించిన నేటి బంద్ రాష్ట్రమంతటా ప్రశాంతంగా జరిగినట్లు వార్తలు అందాయి.

ఈ బంద్‌వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు ఎట్టి ఇబ్బంది కలుగలేదని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. పి. నరేన్ హైదరాబాదులో సచివాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

రాష్ట్రమంతటా దుకాణాలు, కాఫీ హోటళ్లు, వ్యాపార సంస్థలు మూత పడ్డాయని శ్రీ నరేన్ చెప్పారు. అయితే ఆంధ్రప్రాంతంలో కరాళాలలో జరుగుతున్న పరీక్షలకు ఎట్టి ఆటంకం కలుగలేదని తనకు సమాచారం అందినట్లు ఆయన తెలిపారు.

రాజధానిలో విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, బ్యాంకులు కొన్ని పరిశ్రమలు బంద్ అయ్యాయి.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ ముద్రణాలయం మామూలుగా పని చేస్తున్నది. కర్మాగారాలలోని ప్రభుత్వ ముద్రణాలయం కార్మికులు, సిబ్బంది బంద్‌లో పాల్గొన్నారు.

పరంగల్లు, కరీంనగర్, గుంటూరు నుండి మాత్రం రోడ్డు రవాణా సంస్థవారి అంతర జిల్లా బస్సులు నడవకుండేలేదని శ్రీ నరేన్ చెప్పారు.

విశాఖపట్నంలోని పోర్టుట్రస్టులో 30 శాతంమంది మాత్రమే కార్మికులు పనులకు హాజరయ్యారు. అందువల్ల పోర్టుట్రస్టు కార్యకలాపాలు దెబ్బతిన్నాయి.

ధరల పెరుగుదల నిరోధానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నందువల్ల బంద్ అవసరమని అధికార వర్గాలవారు పేర్కొన్నారు. అయితే శాంతి భద్రతలు దెబ్బతినకుండా ప్రభుత్వం సకల చర్యలు తీసుకోగలదని అధికారవర్గాలవారు చెప్పారు.

విజయవాడ

విజయవాడలో ఈ బంద్ ఒకటి, రెండు చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతముగా జరిగింది. ఆర్.టి.సి. బస్సు డిపో వద్ద మాత్రం సమ్మెచేయని కొందరు వర్కర్లు సమలో ప్రవేశించి బస్సులను వెలుపలికి తీసుకుపోవటానికి దుర్యత్నించి వస్తుడు బంద్‌లో పాల్గొంటున్న ఆర్.టి.సి. వర్కర్ల వారిదారిని అటకాయించిన ఫలితముగా పోలీసులు జోక్యం చేసుకొని 48 మందిని నిర్బంధంలోకి తీసుకువెళ్ళారు.

పట్టణంలో ఇంకా ఇతర ప్రాంతాలలో పోలీసులు మరో 37 మందిని పట్టుకున్నారని తెలిసింది.

పట్టణంలో కొన్ని బ్యాంకులు అంతంత మాత్రంగా పని చేశాయి. సమ్మె చేస్తున్నలేదా బంద్‌లో పాల్గొంటున్న సిబ్బంది సభ్యులు కొందరు గుంపులు గుంపులుగా అన్ని బ్యాంకులకు పోయి వాటిని మూయించే ప్రయత్నం చేశారు.

స్థానిక పి.డబ్ల్యు.డి., కార్యాలయం ఎదుట ప్రదర్శకులు అలజడి చేయగా కార్యాలయం సిబ్బంది వెలుపలికి వచ్చివేశారు. కొంత తడవు దానిని మూసివేశారు.

రిక్షాలు, సిటీబస్సులు, ఆటోలు, లారీలు మొదలైన ఇతర నాహనాలు రోడ్లపై కనరాలేదు. రైలుబండ్లు మాత్రం మామూలుగా నడచాయి.

కొన్ని కళాశాలలు కూడా మూసివేశారు. పరీక్షలు జరుగుతున్న కాలేజీలకు పరీక్షార్థులు కాలినడకనా సొంత శకటాలపైన వెళ్ళారు.

గుంటూరు విజయవాడల మధ్య బస్సుల నడక బాగా దెబ్బతిన్నది. విజయవాడ డిపోలో 11 గంటల వేళ పోలీసుల సహాయంతో కదిలే టందుకు సిద్ధంగా కొన్ని బస్సులు వున్నాయి. వాటిలో ప్రయాణికుల సంఖ్య చాలా స్వల్పం.

నెల్లూరు

అత్యవసర వస్తువుల అధిక ధరల సందర్భాన సీ.పీ.ఐ., సీ.పీ.ఎం., కార్మిక సంఘాలు ఏర్పాటు చేసినబంద్ కార్యక్రమం ఇక్కడ జయప్రదంగా సాగింది. పట్టణంలోని వ్యాపారసంస్థలన్నీ మూసివేయబడినాయి. సినిమా థియేటర్లు కూడా నేటికి ఒక ప్రదర్శనాన్ని నిలిపివేశాయి. బస్సులు, రిక్షాలు, టాక్సీలు కూడా నడవలేదు పిల్లల బృందం ఒకటి వచ్చిపోయే ప్రవేటు కార్లను ఆపి ఆ తరువాత వెళ్లనిస్తున్నారు. ఇటుకూరిపేడ్డులో ఒక హోటలుతెరచి వుండగా కొంతమంది హోటల్లో ప్రవేశించి పొయ్యిలో నీరు పోశారు. మూలపేటలో, ఒక చిన్న హోటల్లో సమ్మె నిర్వాహకుల బృందం ఒకటి ప్రవేశించి పొయ్యిలో నీళ్లుపోశారు. ఇంతవరకు అవాంఛనీయమైన సంఘటనలు ఏమీలేవు.

వెంకటగిరి

వెంకటగిరిలో బంద్ జరిగింది. బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని దుకాణాలు తెరచివున్నాయి. బంద్ జయప్రదంకాదు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

కడప

ధరల పెరుగుదలకు నిరసనగా ఇక్కడ బంద్ పాక్షికంగా జరిగింది. అంగళ్ళు, వాణిజ్య సంస్థలన్నీ మూసివేయబడినవి. శకటాలు రాకపోకలు కూడా బంద్ అయ్యాయి. మార్కెట్ ప్రదర్శనలు నిలిపివేయబడినవి. అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు వార్తలేవీ అందలేదు. బంద్ ప్రశాంతంగా జరిగింది.

తిరుపతి

కమ్యూనిస్టుపార్టీ కార్మిక విభాగం యూనియన్‌వారు, తిరుపతి ఆందోళనకారులు తిరుపతి—తిరుమల దేవస్థానం బస్సులను, ప్రైవేటు బస్సు సర్వీసులను స్తంభింపజేశారు. తిరుపతిలో అంగళ్లన్నీ మూసివేయబడినవి. తిరుమలలో అంగళ్లన్నీ తెరువబడినవి. ఒక్కరు కూడా బంద్‌ను పాటించలేదు.

(స్వ. వి.)

వచ్చేనెల 10 నుంచీ సిల్కుల నిర్మాణం బంద్ : సిబ్బంది సంఘానికి నిర్మాతల హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 24: చలన చిత్ర పరిశ్రమలు సెప్టెంబరు 10 వ తేదీలోగా శాంతి నెలకొనకపోతే చిత్ర నిర్మాణ కార్యకలాపాలను నిరవధికంగా నిలుపుదల చెయ్యాడానికి దక్షిణ భారత చలన చిత్ర నిర్మాతలు, స్టుడియో అధిపతులు, అవుట్‌డోర్ సరికరాలు అద్దె కిచ్చేవారు నిన్న దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి భవనంలో సమావేశమై నిర్ణయించారు. ఈ సమావేశానికి మండలి అధ్యక్షుడు శ్రీ సుందరలాల్ నహాతా అధ్యక్షత వహించారు.

దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమ సిబ్బంది సమాఖ్య వైఖరిపట్ల నిరసనగా ఈ నిర్ణయం తీసుకోనబడింది.

ఇప్పటికి 107 రోజులుగా కొన్ని నిర్మాణ సంస్థలలో సిబ్బంది పని చేయకుండా సమాఖ్యని నిరోధిస్తూందని, యజమానులకూ సిబ్బందికి మధ్యనున్న వివాదాలను, త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం రాజీ సంఘానికి పంపిన పిదప పరిష్కరించవలసిందిగా కోరుతూ సమాఖ్య ఇటువంటి చర్యలను ఏకపక్షంగా తీసుకోవడం ఒప్పందం అతిక్రమణే కాగలదని ఈ సమావేశం తీర్మానించింది.

సినిమా పరిశ్రమ సిబ్బంది గనుక ఇటువంటి కార్యకలాపాలను కొనసాగించినట్లయితే దక్షిణ భారత చలన చిత్ర నిర్మాతల గిల్డు, దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి, దక్షిణ భారత చలన చిత్ర సిబ్బంది సమాఖ్యలమధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం రద్దయిపోగలదని ఈ సమావేశం హెచ్చరించింది. కొందరు సంగీతకారులు రికార్డింగ్ నని ఆటంకపరచడాన్ని కూడా సమావేశం నిరసించింది.

భారత్—కెనడాలచే సమిష్టిగా పరిశ్రమల స్థాపన అవకాశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24: భారతదేశము, కెనడా కలిసి సమిష్టి యత్నాలు చేసేందుకుగల అవకాశాలను గురించి కెనడా రక్షణమంత్రి శ్రీ రిచర్డ్‌సన్, భారత రక్షణమంత్రి శ్రీ జగ్జీవనరాం నిన్న ఇక్కడ చర్చించారు.

ఉభయ దేశాలూకలిసి, న్యూస్‌ప్రింట్, ఎరువుల కర్మాగారాల వంటి వాటిని సమిష్టిగా స్థాపించవచ్చునని ఈ చర్చలలో సూచింపబడింది.

ఆతరువాత శ్రీ రిచర్డ్‌సన్ పత్రికల వారితో మాట్లాడుతూ రమదేశం అణుశక్తిని పెంపొందించడాన్ని వ్యతిరేకిస్తుందని, అయితే దేశరక్షణకుగాను అణ్వాయుధాలతో శత్రువులను ఎదుర్కొనే శక్తి వుండాలని తాము అంగీకరిస్తామని ఆయన అన్నారు. కామన్వెల్త్ రాజ్యాల మధ్య సమ్మిళిత సంబంధాలు వెలకొనాలని ఆయన ఇజ్జిస్తి చేశారు.

శ్రీ రిచర్డ్‌సన్ రేపు జెరూసలెంకు వెడుతున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 24: ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కుటుంబ ప్రావిడెంట్ ఫండ్ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

తిరుపతి పరిసర గ్రామాలకు ప్రకాశం సంచార ఆస్పత్రి

తిరుపతి, ఆగస్టు 24: ప్రకాశం శత జయంత్యుత్సవాల ముగింపు సందర్భంగా నిన్న సాయంత్రం యిక్కడ ప్రకాశం సంచార ఆస్పత్రికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. జగన్నాథరెడ్డి పారంభోత్సవం జరిపారు.

చిత్తూరుజిల్లా ప్రకాశం శతజయంత్యుత్సవాల సంఘం యీ సందర్భంగా పాలిటెక్నిక్ కాలేజి ఆడిటోరియంలో జరిపిన సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ ప్రకాశం జీవిత చరిత్రలోని ముఖ్యమైన సంఘటనలను, త్యాగాలను వివరించారు. జీవన విధానము, త్యాగము, సిద్ధాంతాల విషయంలో ఆయన ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయుడని, మన మహాత్మా గాంధీ కంటే గొప్పవారని అన్నారు. ప్రకాశం తన సర్వస్వము త్యాగముచేసి, ప్రజలకోసం వారి సమస్యలపుంటూ, బారిస్టర్‌గా లక్షల రూపాయలు ఆర్జించినా ప్రజలతోపాటు ఆయనా కష్టనష్టాలనుభవించారని, ఇక మహాత్మా గాంధీ సోదరకోసము కృషి చేసినా ఆయనకు అన్ని సౌఖ్యాలు, బిర్లాల మద్దతు లభించాయని, అయితే ఆయన కష్టపడలేదని, వస్తువులుండలేదని శ్రీ అయ్యంగార్ వివరించారు.

ప్రకాశం పంతులును లాలాలజపతిరాయ్‌తో పోలుస్తూ, ఆయన ఎవ్వరినీ లక్షపెట్టలేదని, ఉత్తర హిందూదేశంలో జన్మించి వుంటే ఆయన వెర్రిపోకంటే గొప్పవారయి వుండేవారని శ్రీ అయ్యంగార్ అన్నారు.

డా. జగన్నాథరెడ్డి మాట్లాడుతూ, రుయా ఆస్పత్రి డాక్టర్ల సహకారముతో, సంచార ఆస్పత్రి అవసరమైన పరికరాలతో తిరుపతికి చుట్టూ 10 మైళ్ళ లోపు గ్రామాలకు ప్రతివారము వెళ్లి పేదవర్గాలవారికి వైద్య సదుపాయాన్ని కల్గిస్తుం దన్నారు.

శ్రీ సతారామశర్మ, ప్రకాశం పంతులును గురించి సంపుటీకరించిన గ్రంథమును ఆవిష్కరించారు చిత్తూరుజిల్లాలో ప్రకాశం శతజయంత్యుత్సవ సంఘం జరిపిన నిర్మాణాత్మక కృషిని ఆయన ప్రశంసించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రామస్వామి రెడ్డి మాట్లాడుతూ, యిప్పుడు సమాజంలో అవినీతి, అక్రమాలు ఎక్కువగ వున్నాయని, యీ చెడుగులను ఎదుర్కొని మంచిసమాజ కోసం పోరాడేందుకు యీ తరంవారికి ప్రకాశం జీవితం ప్రేరణ కలిగించాలని అన్నారు.

తొలుత జిల్లా ప్రకాశం శతజయంత్యుత్సవ సంఘాధ్యక్షుడైన కరెక్టరు శ్రీ ఎల్లి యప్పన్ స్వాగతం చెప్పి, జిల్లాలో జరిపిన వివిధ కార్యకలాపాలను వివరించారు. ప్రకాశం కుటుంబానికి మన యోధ్యాత్మైన శాశ్వత నిధికి చిత్తూరుజిల్లా మండి రు. 20 వేలు యిచ్చినట్లు ఆయన తెల్పారు.

కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ నివేదికను చదివారు.

ప్రకాశం జీవితాన్ని గురించి పరిశోధనలు జరిపేందుకు సౌకర్యాలు కల్పించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అధికారులకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ సలహా యిచ్చారు. (స్వ. వి.)

మదరాసు నగర వార్తలు

మద్రాసు, ఆగస్టు 24: పెట్రోలుధర పెరిగిన దృష్ట్యా టాక్సీబాడుగ 10 పైసలు ఆటోరిక్షా బాడుగ 5 పైసలు పెంచమని తమిళనాడు టాక్సీ, ఆటోరిక్షా డ్రైవర్లసంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్ర బస్సు యజమానుల సమాఖ్య గూడా ప్రయాణికుల చార్జీని కి. మీ. కు 5 పైసల రేటుకు పెంచేందుకు అనుమతి కోరింది. మాఫ్‌రోడ్డు పైచార్జీ 0. 08 పైసలకు, పట్టణ సర్వీసుచార్జీ ఒకటిన్నరరెట్లు పెంచేందుకు వారు అనుమతి కోరారు.

వాణిజ్యపన్ను శాఖ అధికారులు ఒకచోట జరిపిన దాడికి నిరసనగా జార్జిటౌన్ వర్తకసంఘం మొదలి వీధిలోని కోట్లయజమానులు నిన్న సాయంత్రం హర్తాలు జరిపారు.

వ్యవసాయదార్లకు విద్యుత్ పై 10 శాతం సర్‌ఛార్జి రద్దు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 24: 1973 ఆగస్టు 1 నుండి ఇంతకుముందు విధించబడిన 10 శాతము సర్‌ఛార్జినుండి వ్యవసాయ వినియోగదారులు మినహాయించబడుతారని ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డు వుత్తర్వు చేసింది.

1972 నవంబరు 1 నుండి ఎస్. టి. ఇంటివాడకం, మొత్తంగా తీసుకొని వినియోగించే తరగతులు మినహా బోర్డు అధన ప్రాంతంలోని వినియోగదారులు చిల్లులపై (మీటరు అద్దె మినహా) 10 శాతము సర్‌ఛార్జి విధిస్తూ ఇంతకు పూర్వము ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి వుత్తర్వు జారీ చేసివుంది. దరిమిలా 1973 ఆగస్టు 1 నుండి వ్యవసాయక రుసుమును కిలోవాట్ గంటకు 12 పైసలనుండి 16 పైసలకు ఎ. ఎం. జి.ని సంవత్సరానికి హార్స్‌పవర్‌కు 50 నుండి 60 రూపాయలకు పెచ్చింది.

దుకాణాలు మూసే వ్యవధి పొడిగింపు

దుకాణాలు, సంస్థలను మూసివేయ వలసిన వేళను రాత్రి 7 గంటలనుండి 8 గంటలకు పొడిగించబడింది.

కర్నూలులోని నిషేధాజ్ఞలు

కర్నూలు, ఆగస్టు 24: డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అరుణాచలం నిన్న యిక్కడ పోలీసు చట్టం క్రింద నిషేధాజ్ఞలను ప్రకటించారు. ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 31 వరకు అమలులో వుంటాయి. (స్వ. వి.)

అనేకచోట్ల ఆహారధాన్యాలదొంగనిల్వలు పట్టివేత

వెంకటగిరి రైల్వేస్టేషను సమీపములో ఈనెల 21వ తేదీ వేకువజామున స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పురుసోత్తం ఒక లారీలో దొంగతనంగా యిరవై జిల్లాకు రవాణా అవుతున్న నూరు బస్తాల ధాన్యమును పట్టుకొన్నారు. లారీ డ్రైవరును మరిద్దరిని అరెస్టు చేశారు.

నెల్లూరు నుండి దొంగ రవాణా అగుచున్న పది బస్తాల బియ్యమును వెంకటగిరి బస్టాండువద్ద వెంకటగిరి తహశీలుదారు శ్రీ కె. నెణుగోపాల రెడ్డి, డిప్యూటీ తహశీలుదారు శ్రీ యం. వెంకట్రామయ్య పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

నెల్లూరులోని ఒక సరకధరం దుకాణంపై నిఘా విభాగంపోలీసులు మొన్న మంగళవారంనాడు జరిపినదాడిలో దాదాపు 1000కిలోల గోధుమ, 376 కె. జి. ల పంచదార పట్టుబడింది. ఆహారధాన్యాల వర్తకుల లైసెన్సు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు దుకాణం యజమానిని అరెస్ట్ చేశారు.

విమకొండ తాలూకా (గుంటూరుజిల్లా) ముప్పాళ్ళ గ్రామంలోని ఒక బియ్యంమిల్లుపై నిఘా విభాగం జరిపినదాడిలో ఆ మిల్లుకు లైసెన్స్‌లేదని తేలింది. 14 క్వింటాలుల బియ్యం, 22 క్వింటాలుల ధాన్యం పట్టుబడింది. మిల్లు మేనేజింగ్ పార్టనర్‌నూ, మిల్లు డ్రైవర్‌నూ అరెస్ట్ చేశారు.

విజయవాడలో మహిళల ప్రదర్శనలు

దాదాపు 100 మంది మహిళలు నిన్న ఉదయం మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యాన విజయవాడ సూపర్‌బజార్ ఎదుట ప్రదర్శనలుజరిపి అత్యవసర వస్తువులు చౌకగా అమ్మాలనీ, బియ్యం కిలో రూపాయికి విక్రయించాలని నినాదాలు చేశారు. పోలీసులు దాదాపు 80 మంది మహిళలను అరెస్టు చేశారు.

విజయవాడలో మరో రెండు చోట్ల ప్రదర్శకులు బియ్యాన్ని కిలో రూపాయికి (కార్డుల ప్రమేయంలేకుండా) కందిపప్పును కిలో రూపాయిన్నరకు అమ్మించిన సందర్భంగా పోలీసులు మొత్తం 5గురిని అరెస్టు చేశారు. దుకాణాలవారు ఎక్కడ అర్థనాదం చేస్తే పోలీసులు అక్కడికివెళ్ళి ప్రదర్శకులను వ్యానుల్లో తీసుకొని వెళ్ళున్నారు.

మాచవరంలోని ఒక వర్తకుడికి చౌకగా వస్తువులు అమ్మమని నిర్బంధపెట్టుచున్నందుకు నిన్న అరెస్ట్ చేసిన 12 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థినులకు కనీసం 11 గంటలపాటు ఆహారం ఇవ్వబడలేదని, వారిని విచారించితులతో క్రిక్కిరిసిన గదిలోకి తోసి తలుపులు బిగించారని, మహిళాప్రదర్శకులను పోలీసులు అవమాని మాట లని లాఠీచార్జి చేశారని రాష్ట్ర సీ.పీ. ఎం కార్యదర్శి శ్రీ ఎం.నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కాకినాడకు 20 కి. మీ. దూరంలోగల గొల్లప్రోలులో వ్యవసాయశాఖ సహాయాధికారి గత 22 వ తేదీన జరిపిన దాడిలో 30 బస్తాల అమోనియా పట్టుబడింది.

ఈ బస్తాలను రైతులకు కంట్రోలు ధరలకు విక్రయించారు.

మారాలం నుండి (హైదరాబాద్) లోని ఒక దుకాణంపై దాడి చేసిన నిఘావిభాగం వారు 41 క్వింటాలుల బియ్యాన్ని పట్టుకొని లైసెన్స్ ఉత్తర్వులను ఉల్లంఘించిన వర్తకుణ్ణి అరెస్ట్ చేశారు.

నిజామాబాద్ సిలారా వాకీవద్ద నొంగచాటుగా 7 క్వింటాలుల బియ్యాన్ని మహారాష్ట్రకు చేరవేస్తున్న 8 మందిని గత 21వ తేదీన అరెస్ట్ చేశారు.

రమిళనాడులోని ఈరోడ్, మూడకు లిచ్చి ప్రాంతాలలోని బియ్యం మిల్లులపై మొన్న రాత్రి ఆహార విభాగం పోలీసులు జరిపిన దాడులలో దొంగచాటు నిల్వచేయబడిన 5100 బస్తాల ధాన్యం పట్టబడింది. దీని విలువ దాదాపు రు. 35 వేలు. ఈ సందర్భంగాపోలీసులు పలుగురు వ్యక్తులపై కేసు రిజిస్టర్ చేశారు.

మధ్యప్రదేశ్‌లో 80 మంది వర్తకుల అరెస్టు

అత్యవసర సరుకులను అక్రమంగా నిల్వచేసినందుకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించిన ధరలకు సరుకులు అమ్మినందుకు, మధ్యప్రదేశ్‌లో దాదాపు 80 మంది వర్తకులు భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చెయ్యబడ్డారు.

పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి జమకు రాని వస్తువులు, చక్కెర, వంట నూనె మొదలైన సరుకులు పట్టుకొన్నారు. భోపాల్, ఇండోర్, జబల్‌పూర్, సాగర్, విడిపాలలో ఈ దాడులు జరిగాయి.

ధరల తగ్గింపుకు కడప ధాన్య వర్తకుల చర్య

రెండు కె. జి. ల పంచదార రేషన్‌కార్డు గలవారికి వారానికి 5 కె. జి.ల చొప్పున రోజుకు 6000 కె. జి. ల బియ్యం విక్రయించటానికి తమ సంఘం నిర్ణయించిందని కడప ఆహారధాన్యాల వర్తకుల సంఘం అధ్యక్షుడు ముద్దాల వెంకటేసుబ్బయ్య ఆంధ్రపత్రికి విలేఖరికి తెలియ జేశారు. ధరలను అదుపు చేసే ప్రయత్నంలో తీసుకున్న నిర్ణయం యిదని గత 22 నుండీ కడప తాలూకా ఆఫీసువద్ద కంట్రోలు రేటుకు విక్రయం ప్రారంభమైందనీ ఆయన అన్నారు. కార్డులు కలవారంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ చర్యల కారణంగా ధాన్యం ధరల తగ్గుదల

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కఠినమైన చర్యల కారణంగా కొన్ని అహారధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయనీ, పప్పుసెనలు, జొన్నలు ధర తగ్గాయనీ, మామూ ధరలు తగ్గుముఖం పట్టాయనీ రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది. సెప్టెంబర్‌లో ఆహార ధాన్యాలను మరింతగా విడుదల చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

గత ఒక వారంలో రాష్ట్రంలో జరిపిన వివిధ దాడులలో 21380 క్వింటాలుల వరి ధాన్యం, 6197 క్వింటాలుల బియ్యం 225 క్వింటాలుల జొన్న, 123 క్వింటాలుల పంచదార, 884 డబ్బాల వనస్పతి, 150 డబ్బాల పాలపొడి, 5720 లీటర్ల కిరసనాయిలు పట్టుబడ్డాయి. వివిధ కంట్రోలు ఉత్తర్వులను ఉల్లంఘించిన 236 మందిని అరెస్ చేయటం జరిగింది.

విశాఖ, పశ్చిమగోదావరి, నల్గొండజిల్లాలలో వచ్చే నెలనుండీ పంచదార టోకు పంపిణీని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ చేపట్టనుంది.

జంటనగరాలు, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కర్నూలు, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలలో పంచదార టోకు పంపిణీ ఫెడరేషన్ యిదివరకే చేపట్టింది.

రాష్ట్రానికి నెలసరిగావచ్చే పంచదార కోటాలో సగభాగం ఫెడరేషన్‌కు అప్పగించటం జరిగింది. టోకు పంపిణీద్వారా ఫెడరేషన్‌కు వచ్చే నెలసరి మొత్తం లాభం రు.1.8 లక్షలని ఫెడరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ ముస్తఫా హుస్సేన్ అన్నారు. ఫెడరేషన్ ద్వారా నెలసరి దాదాపు 6000 టన్నులు పంచదార పంపిణీ అవుతున్నది.

అత్యవసర వస్తువులను సేకరించి వినియోగదార్లకు న్యాయమైన ధరలకు విక్రయించే నిమిత్తం రు.5 కోట్ల పెట్టుబడితో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా నియమించ బడిన సంఘం 14 వస్తువులను అత్యవసర వస్తువులుగా పేర్కొన్నది.

ఏచర్లదినం బహిష్కరణకు ఉపాధ్యాయుల నిర్ణయం

పూనా, ఆగస్టు 24: ప్రభుత్వం ప్రాథమికోపాధ్యాయులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా సెప్టెంబరు 5వ తేదీన జరిగే 'ఉపాధ్యాయులదినం'ను బహిష్కరించాలని అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య దేశంలోని తన విభాగాలన్నిటికీ విజ్ఞప్తినిచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వాలలోఅనేకం ప్రాథమికోపాధ్యాయుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచలేకపోయినందుకు, కొఠారి సంఘం సిఫార్సులను ఘోరంగా వెనక్కి నెట్టివేయడుకు నిరాకరిస్తూ వెలువెత్తుతూ సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసరు అరుణ్ ఎం. డోండే ఒక ప్రకటన చేశారు. ప్రాథమికోపాధ్యాయులను జిల్లా పరిషత్తుల పరం చేసే సర్వసామాన్య విధానం రాజకీయ పరంగా వారిని వాడుకోవడానికి, వారిపై కక్ష సాధించడానికి దారి తీసిందని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యను జాతీయం చేయాలని, దానిని కేంద్ర జాబితాలో చేర్చాలని, ప్రాథమిక విద్య తాలూకు నిర్వహింపబడటానికి స్వతంత్రమైన, చట్టబద్ధమైన అధారిటీని నెలకొల్పాలని, కేంద్రం విధించిన కనీసవేతనాన్నీ, ఉద్యోగ పరిస్థితులను, అమలు పరచాలనిసమాఖ్య కోరుతున్నది.



'ఈ నిరుద్యోగం, అధికధరల్తో మన జీవనమే కష్టంగా ఉంటే వాళ్లకా వాతావరణాన్ని ఏర్పరిచే ఓపిక మనకెక్కడిది గురూ !'

మారుపేరుతో బస్‌ప్రయాణం: రాజధానిలో ఇద్దరికి జుల్మానా

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 24 : ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం దాదాపు 11 గంటల సమయంలో ఒక వ్యక్తి అఫ్‌జల్‌గంజి — పికింద్రాబాదు రూటు బస్సు ఎక్కాడు. కండక్టరు టికెట్టు అడిగినప్పుడు సాహసి మాపించాడు. అదిఆర్. టి. సి. ఉద్యోగులకు ఇచ్చే గుర్తింపు కార్డు. కార్డులో ఫోటో కూడా ప్రయాణికుడిదే. పేరు ఎస్. కుమార్.

అంతసరకు ఆ ప్రయాణికుడి అదృష్టం బాగానే వున్నది. కాని దురదృష్టవశాత్తు అతను ఆర్. టి. సి. ఉద్యోగి కాదనే విషయం గుర్తించబడింది. అంతటితో ఎస్. కుమార్ పేరులో ప్రయాణం చేస్తున్న వ్యక్తి అట కట్టింది.

ఈ ప్రయాణికుడి అసలు పేరు పి. కుమార్. ఇతనిపై రెండు నేరాలు ఆరోపించబడ్డాయి. సుదర్శనం టికెట్టు లేకుండా ప్రయాణం. సంచార న్యాయస్థానం ఈ నేరాన్ని విచారించింది. పేజిస్ట్రేటు ఒక రూపాయి జుల్మానా వేశారు.

రెండవ నేరం మారు పేరుతో మోసం. ఇది పెద్ద నేరం. సంచార న్యాయస్థానం ఇతనిని తిరిగి పోలీసులకు అప్పగించింది. అఫ్‌జల్‌గంజ పోలీసుస్టేషను సబ్‌ఇన్‌స్పెక్టరు సెక్షను 419 క్రింద మూడవ పిటి మేజిస్ట్రేటు కోర్టులో కేసు వెశ్శాడు.

శ్రీ పి. కుమార్‌కు ఈనెల 20వ తేదీన పై నేరానికి రు. 100 జుల్మానా విధించబడింది.

గుర్తింపు కార్డుపై అసలు ఫోటో తీసివేసి స్వంత ఫోటో అతికించుకొని మారు పేరుతో ప్రయాణం చేసింది ఇతను ఒక్కడే కాదు.

ఈనెల 21వ తేది ఇలాటి సంఘటనే మరొకటి జరిగింది. రాబర్ట్సు అనే ఆర్. టి. సి. డ్రైవరు పేరుతో శామ్యూల్ అనే వ్యక్తి ఇదే నేరం చేశాడు. అతనికి సంచార న్యాయస్థానం టికెట్టు లేకుండా ప్రయాణం చేసినందుకు రు. 50 జుల్మానా వేసింది. మారుపేరుతో మోసం చేసిన నేరానికి, అతనిపై వేరే కేసు మోపబడుతున్నది.

మూడు చోట్ల దాడులు

ఈనెల 21వ తేదీ వేకువజామున స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పురుసోత్తం ఒక లారీలో దొంగతనంగా యిరవై జిల్లాకు రవాణా అవుతున్న నూరు బస్తాల ధాన్యమును పట్టుకొన్నారు. లారీ డ్రైవరును మరిద్దరిని అరెస్టు చేశారు.

నెల్లూరు నుండి దొంగ రవాణా అగుచున్న పది బస్తాల బియ్యమును వెంకటగిరి బస్టాండువద్ద వెంకటగిరి తహశీలుదారు శ్రీ కె. నెణుగోపాల రెడ్డి, డిప్యూటీ తహశీలుదారు శ్రీ యం. వెంకట్రామయ్య పట్టుకొని స్వాధీనం చే

గంటల పంచాంగం

ప్రమాదినామ సం. శ్రావణ బహుళ ద్వాదశి 1973 ఆగస్టు 25 శనివారం బహుళ ద్వాదశి సా. 4-54, పునర్వసు సా. 6-05, వర్జ్యం ఉ. 7-04 ల 8-32 కు. వర్జ్యం రా. 1-25 ల 2-53 కు.
1973 ఆగస్టు 26 ఆదివారం బహుళ త్రయోదశి సా 2-06, పుష్యమి సా. 4-05, వర్జ్యం రా. 3-52 ల 5-20 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

అందరికీ అందుబాటులో ఉండాలని
ఆకాంక్షించిన ప్రియతమ తన సుమంబుకుడు
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
జ్ఞాపకార్థం వారు ధర్మపత్నులు కీ॥శే॥
(మహాభారతము)

ప్రమాదినామ సం. శ్రావణ బహుళ ద్వాదశి శనివారం

ఆహారధాన్యాల దిగుమతులు

ఈ ఏడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పోయిన ఏడాది ఉత్పత్తి కన్నా పదమూడు శాతం అధికంగా ఉంటుందని నిపుణులు అంచనాలు వేస్తున్నారు; కాని, ఇందులో 65 శాతం ఇప్పటికే అమ్ముడు పోయిందట. ఈ సంవత్సరం మిగులు నిల్వలు 82 లక్షల టన్నులకన్నా మించవని ఈ నిపుణులే అనుకుంటున్నారు. (పోయినసంవత్సరం మిగులు నిల్వలు కోటి పదిలక్షల టన్నులు మాత్రమే.) అమెరికాలో కూడా గోధుమ ధరలు మరుకుగా పెరుగుతున్నాయి. ఇదంతా ఈవారం గోధుమ ధర టన్నుకు 174 డాలర్లకు పైగా ఉండిన సందర్భంలో శ్రీ నిక్సన్ నిగుమతుల ద్వారా దేశంలో గోధుమ ధరలని అదుపులో ఉంచటానికి ప్రయత్నించ వచ్చునని పదంతులు బయలుదేరాయి. బ్రిటన్ ఈ ఏడు 50 లక్షల టన్నులదాకా గోధుమని దిగుమతి చేసుకొన వచ్చునని వార్తలు సూచిస్తున్నాయి. యూరప్ ఖండం మొత్తంమీద గోధుమ పంట ఆరు శాతం తక్కువ అని తెలుస్తోంది. పార్లమెంటులో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షిండే భారతదేశం గోధుమని ఒక టన్నుకి 200 డాలరులదాకా ఇచ్చి కొని దిగుమతి చేసుకొన వచ్చునని సూచించారు. అంటే, భారత ప్రభుత్వం విదేశీయులకి ఒక క్వింటాల్ గోధుమకి రు. 150 దాకా ఇవ్వటానికి సిద్ధంగా ఉందన్న మాట. ప్రపంచంలోతటా ఏర్పడిన కొరతల వలన ధరలు ఈవిధంగా అధికం అవటంలో ఆశ్చర్యం లేదు. దిగుమతులు చేసుకొనదలచుకొన్న వారు వాటికి మిక్కువ ధరలు ఇవ్వదలుచుకొనటంలో కూడా ఆశ్చర్యంలేదు. అయితే, భారతదేశంలో రైతులకి ప్రభుత్వం క్వింటాల్‌కి రు. 84 కన్నా అధికంగా ఇవ్వటానికి విరాకరించటం మాత్రం ఆశ్చర్యం కలిగించేట్టుగానే ఉంటుంది. పోయిన సంవత్సరం గోధుమ సంటకన్నా ఈ ఏడాది సంట అంత తక్కువగా లేదు కాని ప్రభుత్వం టోకువ్యాపారం స్వాధీనం చేసుకొనకముందు ఉన్న సగటు నెల కనీసం రెండురెట్లు అయింది. ఇంకా పెరుగుతూనే ఉందని కొందరు అంటారు. దీనినిబట్టి ప్రభుత్వ సేకరణ విధానంలో ఏదో లోపం ఉందని ఊహించవచ్చు. ఈ లోపాలకి తీవ్రమయిన ద్రవ్యోల్బణం మరింత తోడ్పడి ధరల పెరుగుదల వివరీతంగా ఉంటోంది. ముందు ముందు వరి సంపిటీని కూడా ప్రభుత్వమే తీసుకొనగలదని రాజకీయవాదులు హెచ్చరిస్తూనే ఉన్నారు. తీసుకొనక తప్పక పోయినట్టయితే పాత పొరపాట్లు చెయ్యకుండా ఉండటం ముఖ్యమని ప్రభుత్వం గుర్తించాలి. సేకరణ వింత ముఖ్యమో సంపిటీ కూడా అంతే. ఈ విషయంలో కూడా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొనాలి.

మొహంజొదారోకు వరదల ప్రమాదం లేదు: పాక్ అధికారవర్గాల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : మొహంజొదారోకు వరదల ప్రమాదం ఎంతమాత్రం లేదని పాకిస్తానులోని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. మొన్న చిన్నగండి కనబడగా దానిని మరమ్మతు చేయడం జరిగిందని మూడు నేల సంవత్సరాల క్రితపు సింధులోయ నాగరికతకు చిహ్నంగా మిగిలి వున్న మొహంజొదారోకు ఎటువంటి ప్రమాదం లేదని ఈ వర్గాలు తెలియజేశాయి.

పాకిస్తానులోని పంజాబు రాష్ట్రంలో ఖాన్‌పూర్ నగరం దాదాపు పూర్తిగా జలమయమైపోయింది. వీధుల్లోకి వరద నీళ్ళు చొచ్చుకు రాకముందే ఆ నగరంలోని జనాభాలో ఒక్క వెయ్యిమంది మినహా మిగతా అందరినీ ఖాళీ చేయించడం జరిగింది. నగరంలో సుమారు రెండు మీటర్ల నుండి 4.8 మీటర్ల వరకు నీళ్ళు నిలబడి ఉన్నాయని పాకిస్తాన్ వార్తాసంస్థ ప్రకటించింది. ఈ నగరాన్ని రక్షించడానికి సైనిక, పౌర అధికారులు మూడురోజులు తంటాలుపడ్డారు. కాని సింధు నది వరద నీళ్ళు క్రమేపీ నగరాన్ని చుట్టుముట్టి వేశాయి.

సింధునది రెండు గట్లు మీరుగా వరద నీళ్ళు దూసుకుపోతూ గ్రామాలను ముంచి వేస్తున్నాయి. అనేక నగరాలకు వరద ప్రమాదం ఏర్పడింది.

వచ్చే సోమవారం నుండి స్వెట్టాలో జరగవలసిన రాష్ట్ర గవర్నర్ల సమావేశం వరదల కారణంగా వాయిదా వేయబడినట్టు రావల్పిండిలో ప్రకటించారు.

జ్యుడీషియల్ కమిషనరు ఫిస్ సద్రుద్దీన్ ఆగాఖాన్ నిన్న రావల్పిండి వెళ్ళి పాకిస్తాను కొత్త అధ్యక్షునితో సమావేశమయ్యారు. ఆ సమావేశంలో ఆయన వరదలు కలిగించిన వినాశం పట్ల తీవ్రమైన ఆందోళన వ్యక్తపరిచారు.

సింధు రాష్ట్రంలో వరదల ఫలితంగా 263 మంది మరణించినట్టు అధికార లెక్కలు తెల్పుతున్నాయి. కాని మృతుల సంఖ్య దగ్గర దగ్గర 7500 ఉంటుందని ఇతర సమాచారం తెల్పుతున్నది.

ఎం. బి. బి. ఎస్. పరీక్షల ఫలితాలు

అనంతపురి, ఆగస్టు 24 : 1973 ఆగస్టులో జరిపిన మొదటి సంవత్సరం ఎం. బి. బి. ఎస్. పార్టు—1, 2 పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు:—

	1	2	3	4	5	6	7	8	9	10
11	13	15	16	17	19	20	21
22	23	24	26	28	30	31	32
33	34	35	36	37	38	40	41
43	45	46	47	48	51	52	53
54	55	56	57	58	59	60	61
63	64	65	66	67	68	69	70
72	74	75	76	77	78	79	80
81	82	84	85	87	88	89	90
91	92	93	94	95	98	99	100
01	03	04	05	08	09	10	11
12	13	14	15	17	18	19	20
21	22	23	24	25	26	27	28
29	30	31	32	33	34	35	36
37	38	39	40	41	42	43	45
46	47	48	50	51	52	54	55
56	57	59	61	62	63	64	65
66	70	71	72		73	74	మరియు
75.							

ఇంగ్లీషు :— 25 27 29 49 మరియు 167.

కెమిస్ట్రీ:— 18 42 44 50 71 83 96 97 116 44 49 58 68 మరియు 69.

పార్టు II

ఆర్గానిక్ కెమిస్ట్రీ:— 1 మరియు 2 మాత్రం.

యువకుని మరణం మర్మంపై మాజిస్ట్రేటు విచారణ

హైదరాబాద్, ఆగస్టు 24 : అనాథర పేట్లలోని ఒక యువకుని మరణంపై మాజిస్ట్రేటు విచారణకు ఉత్తర్వు చేయబడింది. నగరంలోని దూల్‌పేట ప్రాంతంలో ఖాళీ ఉదయం ఆ యువకుని శవం నెత్తురు మడుగునుంచి ఉద్ధరించబడింది.

ఈ సంఘటన సందర్భాన పోలీసు స్టేషనుపై మూకదాడి వార్త నిన్నటి ప్రకటించిన సంగతి తెలిసిందే.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

౫౩ వ సర్గ

వ పీజేయం వ భోజేయం
ప్రత్యహం మమ భోజనం
కథం మే జీవితిష్యంతి
రామోయద్యలిషిష్యతే 20

రాముడు ఎట్టాభిషేకమే జరిగితే నిత్యమూ నేను తినే అహారపదార్థాలు లాకను. నీరు తాగను. ఈనాటితో నా బ్రతుకు సరి. నేను బ్రతికి ఉండాలంటే చెప్తున్నాను విను.

యుత్తదుక్తం త్వయా వాక్యం
ప్రీత్యా నృపతినందన!
తచ్ఛక్తి వితథం కార్యం
ఏవం గచ్ఛతు రాఘవః 21

ఒకప్పుడు దేవాసుర యుద్ధంలో దేవతలకు సహాయం చెయ్యడానికి వెళ్ళాల్సి వచ్చినపుడు నీతో నేను కూడా వచ్చాను. ఒకానొక అవస్థలో నేను నీకు తోడ్పడ్డాను. తరువాత అసురులను గెల్చి వస్తూండగా 'నీవు చేసిన సహాయానికి సంతోషించాను. నీకు రెండు వరాలిస్తున్నాను కోరుకో' అన్నావు. జ్ఞాపకం, ఉందా? సత్యపరిపాలనలో పాటిలేని రాజోత్తముడవు. నా కిచ్చిన మాట నిలుపుకోవాలంటే ఆ పట్టాభిషేకం కట్టిపెట్టు. రాముణ్ణి అడవికి పంపించు. అలా చేస్తే నీ సత్యప్రతానికి లోపం రాదు. నా వరం సఫలం అవుతుంది. (అప్పుడిస్తానన్న వరం తరువాత సమయం వచ్చినపుడు కోరుకుంటానన్నాడికైకేయి. సమయంచూసి యిప్పుడీ విధంగా కోరింది. రెండవ వరం భరతునకు పట్టాభిషేకం చెయ్యడం.)

న రాజా సత్యవాన్ దేవ్యా
వరదాన మనుస్మరన్
మమోహ వచనం స్మృత్వా
కైకేయ్యాః క్రూర మప్రియమ్ 22

సత్యపరిపాలన కోసం ప్రాణమైనా, యిచ్చే ఉదారస్వభావం గల మామామగారు ఆనాటి వరదానం జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఇప్పుడు కాదనడానికీ లేదనడానికీ వీలులేదు. కాని ఆ సమయంలో రాముని అరణ్యానికి పంపవలసిందని కోరడం ఆయనకి చెవులలోంచి పొదయాన్ని పరుసైన బల్లెంతో పొడిచినట్టయింది. వెంటనే మూర్ఛపోయారు.

తతస్తు న్దదివో రాజా
సత్యధర్మే వ్యవస్థితః
జ్యేష్ఠం యశస్వినం పుత్రం
రుదన్ రాజ్య మయాచత 23

కొంతసేపటికి తెలివొంది సత్యపాలకులైన మా మామగారు పెద్దల మాటను కలలోనైనా జవదాటని సుగుణమూర్తిని పెద్ద కొడుకును నా పతిని రాజ్య మివ్వమని ఏడుస్తూ యాచించారు.

(క్షత్రియ కులధర్మాన్ననుసరించి పెద్దకొడుకే రాజ్యాధిపతి కావాలి. ప్రజల అభిప్రాయాన్ని అనుసరించి, కులగురువుల ఆజ్ఞ ప్రకారం, మంత్రుల ఆలోచనలో అన్నివిధాలా అర్హత గల పెద్దకొడుకు శ్రీరాముడు రాజ్యాధిపతి అవుతాడనీ తానింక విశ్రాంతి తీసుకోవచ్చనీ దశరథుడు ఎంతో సంతోషంగా ఉన్న సుభసమయంలో కైకేయి కోరిన వరం ఆయనకే కాదు, కోసల రాజ్యానికంతకూ దుఃఖకారకమే అయింది. కవక అంత పెద్దవాడూ రోదించడం విరతకాదు.

రాముడు అంగీకరించునో లేదో తన వరాన్ని అని కైకేయికి అనుమానం చెందుతుందో? సైగా కులాచారం ప్రకారం సర్వాధికారాలూ రామునివే. అతడు రాజ్యం తనదే— అంటే తన మాట వినవలి? యీ చిక్కు ఎలా చల్లారుతుంది? అని ఆలోచించి పెద్దవాడైన దశరథుడు రాముణ్ణి రాజ్యం యాచించాడు. సుగుణాభిరాముడు రాముడు కాదంటాడా? అని ధైర్యం.)

[సశేషం]

దినఫలం

25—8—1973 శనివారం

(శక సం. 1895 భాద్రపద మాసం 3)

మేషం :— వ్యాపారంలో పాటివారి పోటీ తగ్గుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యంబాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

మిథునం :— మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సిద్ధించగలదు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

కర్కాటకం :— కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం :— మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. పుణ్యకార్యాలు చేస్తారు.

తుల:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం:— ఈ దినం మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో ప్రయాసకు గురికాగలరు.

ధనస్సు :— ముఖ్యమైన పనులు లాభదినం పూర్తిచేయడం మంచిది. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఉద్యోగంలో యితరుల విమిత్రం శ్రమకు గురికాగలరు. ఆనందభరం కోసం వ్యయం చేస్తారు.

కుంభం :— వ్యాపారంలో అదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

మీనం :— సామాన్యమైన పనులకు కూడా మీరు యితరుల కృషిపైయే ఆధారపడవలసి వస్తుంది. పాటివారితో గౌరవం పాటించండి. దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్

వాటర్‌గేట్ ఉదంతంలో సిగ్గుచేటు ప్రవర్తన: శ్రీ నిక్సన్ ఒప్పుకోలు

వాషింగ్టన్, ఆగస్టు 23: వాటర్‌గేట్ ఉదంతం కైటికి వచ్చిన తర్వాత మొదటిసారిగా నిన్న అధ్యక్షుడు శ్రీ నిక్సన్ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఉదంతంలో తన పర్యవేక్షణ అపరిపక్వత చెందే విధంగా నడుచుకోవడం జరిగినట్టు ఒప్పుకున్నారు. పత్రికాగోష్ఠి జరిపినంతసేపూ ఆయన నిశ్చలంగా ఉన్నప్పటికీ ఒక్కోసారి ఆయన గొంతులో వణుకు కనిపించింది.

మార్చి 15వ తేదీ తర్వాత ఆయన పత్రికాగోష్ఠి నిర్వహించడం ఇదే మొదటిసారి. ఈ పత్రికాగోష్ఠి 45 నిమిషాల సేపు జరిగింది. దానిని దేశవ్యాప్తంగా టెలివిజన్‌లో ప్రసారం చేశారు. చట్టం ప్రకారం నడుచుకోకుండా ఆయన అధ్యక్షునిగా తాను స్వీకరించిన ప్రమాణాన్ని ఉల్లంఘించలేదా అని పత్రికాప్రతినిధులు అడిగారు.

పెంటగన్ పత్రాల కేసు విచారణలో న్యాయమూర్తి జంటం పెట్టే ప్రయత్నం సాగించారా, లేదా అని, కంబోడియాలోని రహస్య బాంబింగు విషయంలో ఆయన అమెరికన్ ప్రజలకు క్షమార్పణ చెప్పుకోనక్కరలేదా అని కూడా వారు ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలను చూసి శ్రీ నిక్సన్ ఎటువంటి కోపాన్ని తెచ్చుకోలేదు. అయితే పట్టుమైన అమెరికాను నిర్మించడానికి 1972 ఎన్నికలో ప్రజలు తనను ఆదేశించారని, వాటర్‌గేట్ ఉదంతాన్ని పాడుకుంటున్నవారు ఆ ఆదేశాన్ని తిరస్కరిస్తున్నారని సూచించే ధోరణిని ఆయన చూపించారు.

వాటర్‌గేటు ఉదంతంపై పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన చెప్పిన జవాబులో కొత్త విషయాలేవీ లేవు.

అయితే శ్రీ విలియం రోజర్స్ స్థానంలో విదేశాంగ మంత్రిగా డాక్టర్ హెన్రీ కిస్సింగర్‌ను నియమించనున్నట్టు ఆయన ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు.

ఉపాధ్యక్షుడు స్పాంజిలో అగ్నూన్యను గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన నట్ల తనకు విశ్వాసం ఉన్నట్టు శ్రీ నిక్సన్ తెల్పారు.

బొంబాయిలో డాక్టర్ల సమ్మె పరిస్థితి

బొంబాయి, ఆగస్టు 23: ప్రభుత్వముపిసలు ఇన్సెన్సరీలలోని రెసిడెంటు డాక్టర్ల సమ్మె నేడు ఏడవ రోజున కళాశాలలకువ్యాపించింది.

సమ్మె చేస్తున్న డాక్టర్లకు మద్దతుగా నగరంలోని దంతవైద్య, పశువైద్య కళాశాలలకువెంబడిన 1200మందికి పైగా విద్యార్థులు ఇవాళ ఉదయం మూడురోజుల సమ్మె ప్రారంభించారు.

సిటీ మెడికల్ కాలేజీలలోని సీనియర్ విద్యార్థులు గత నాలుగురోజులనుండి సమ్మెచేస్తున్న డాక్టర్లపట్ల సానుభూతిసూచకంగా లెక్చర్లకు వార్డు డ్యూటీలకు హాజరు కావటంలేదు.

ఈలోగా సమ్మె చేస్తున్న వైద్యులను హాస్టళ్ల నుంచి ఖాళీ చేయించడంపై వారికి, మహారాష్ట్రప్రభుత్వము, నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు నుద్య వచ్చిన తగాదాపై నేడు కూడా బొంబాయి హైకోర్టులో విచారణ జరిగింది. న్యాయమూర్తులు శ్రీ ఎస్.బి.భాయ్, శ్రీ పి.బి.సావంత్‌లు ఈ విచారణ కొనసాగించారు.

నిన్న రోజా శెలవు అనంతరం నేడు కోర్టులో విచారణ ప్రారంభమయ్యేప్పటికి న్యాయమూర్తుల ముందు సమ్మె చేస్తున్న వైద్యులు 400 ఆఫీసబిట్లు దాఖలు చేశారు.

నగరంలోని దంతవైద్య కళాశాలలు రెండింటిలోని క్లినిక్ అసిస్టెంట్లు నేటి నుంచి మూడు రోజులసమ్మె ప్రారంభించారు.

గోదావరికి ప్రమాదంగా వరదలు

అవురంగాబాద్, ఆగస్టు 23 : గోదావరి నదికి వరద ప్రమాద స్థాయి దాటి ఇవాళ ఉదయం నాందేడ్ పట్టణంలోని పల్లపు ప్రాంతాల్లోకి జలం ప్రవేశించినందున ఆ ప్రాంతం నివాసులను అక్కడ నుండి ఖాళీ చేయించటం జరుగుతోంది.

డివిజనల్ కమిషనర్‌కు అందిన వర్తమానం ననుసరించి గోదావరి ప్రమాదస్థాయి (అంటే 390 మీటర్లకుపైగా) దాటింది.

గత నాల్గు దినాలుగా నిరంతర వర్షము, వర్షనిజిల్లాలోని సిద్ధేశ్వరం డాము నుండి నీరు వదలటం వలన నీటిమట్టం పెరుగుతోంది.

రాయచోటి సమితి టీచర్లకు బకాయిలు అందని దుస్థితి

రాయచోటి, ఆగస్టు 23: రాష్ట్రప్రభుత్వం గత ఆగస్టునుండి పెంచిన కరువు భత్యము బకాయిలు రాయచోటి సమితి ఉపాధ్యాయులకు యింకా అందలేదని, బకాయిల విషయం అడిగి నప్పుడల్లా సమితి అధికార్లు—తెక్కాలు వంపించాలి. మొత్తాలు మంజూరు కాలేదు. ఇంకా వ్యవధి పట్టేట్టుంది. అని సమాధానాలు ఇస్తున్నారని సమితి ప్రాథమికోపాధ్యాయుల హెడ్‌మాస్టర్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

హరిజనుల స్థితిగతుల మెరుగుదలకు గట్టి కృషి: కేంద్రమంత్రి హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 24: హరిజనులపై అత్యాచారాలను అరికట్టేందుకు, వారి,విద్యా,సాంఘిక ఆర్థికస్థితిగతులను మెరుగు పరచేందుకు ప్రభుత్వం పరిపాలనా సంబంధమైన, చట్టసంబంధమైన చర్యలన్నిటినీ తీసుకుంటుందని దేశీయాంగ శాఖామంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నిన్న పార్లమెంటులో చెప్పారు.

ఈ విషయంపై శ్రీ జ్యోతిర్మయిబాసు (సి.పి.ఎం) లేవదీసిన చర్చలకు సమాధానమిస్తూ ఇది జాతీయప్రాధాన్యంగల సమస్యలని, దానిని పార్టీలు, సిద్ధాంతాలు ప్రమేయం లేకుండా సమాజంలోని అన్ని వర్గాలవారి సహకారంతోను పరిష్కరించవలసి వున్నదని ఆయన అన్నారు.

చర్చలో అధికార పక్షం సభ్యులు ప్రతిపక్ష సభ్యులుకూడా చలువురు హరిజనులపై అత్యాచారాలు పెచ్చు పెరిగిపోతున్నందుకు వివారాన్ని వ్యక్తంచేశారు. ఈ పెరుగుదలకు కారణం ప్రభుత్వం ఏమీచర్యలు తీసుకొనక పోవడమేనన్నారు.

గుంతకలు ప్రెస్ వర్కర్ల యూనియన్

గుంతకల్లు, ఆగస్టు 23: స్థానికప్రింటింగ్ ప్రెస్ వర్కర్ల యూనియన్‌కు క్రింది వారిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ కె. వీరన్న. కార్యదర్శి శ్రీ ఎం. బి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీ పి. రామకృష్ణ. కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు బి. ఎస్. కృష్ణమూర్తి, జి. వెంకటేశ్వర్లు, ఎం. బి. వెంకట కృష్ణమూర్తి, ఎం. ఆదినారాయణ, హెచ్. అబ్దుల్ సత్తార్, నిజాముద్దీన్, కె. జగన్నాథన్, యల్లయ్య, షంషుద్దీన్, లక్ష్మీపతి, ఎస్. అహమ్మద్, రంగస్వామి.

బాలమురళికి సువర్ణ గండపెండేరం

రాజమండ్రి, ఆగస్టు 24: ఇటీవల ఇక్కడ జరిగిన ఒక విశేష కార్యక్రమంలో సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు శ్రీ బాలమురళీకృష్ణకు సువర్ణగండపెండేరం, సువర్ణ ఘంటా కంకణం బహూకరించబడ్డాయి.

శ్రీ భగవద్రామానుజ క్రతువు సంపూర్తి

శ్రీపెరంపుదూరు, ఆగస్టు 23: శ్రీ ఆదికేశవ పెరుమాళ్ శ్రీ భాష్యకారుల సన్నిధిలో పదు రోజుల పాటు జరిగిన శ్రీ భగవద్రామానుజక్రతువు శ్రీ రామ సంధాన సంప్రోక్షణ మహోత్సవం అదివారంనాడు పూర్ణాహుతితో పూర్తయింది.

వేదాది బిరుదులు ఈ క్షేత్రవాసులు తొడికం తారు. ఆంధ్రప్రదేశ్‌నుంచికూడా పలువురు వచ్చారు.

ఈ ఉత్సవాలలో పాల్గొన్న విద్వాంసులను శ్రీ శ్రీమన్నారాయణ రామానుజదాసర్ అనే మఠంలో సత్కరించారు.

రాజధానిలో ఒకని మృతి: పోలీసుఠాణాపైమూకలదాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 23: గత రాత్రి పోలీసులు ఒక మనిషిని కొట్టి చంపారనే అనుమానంతో రెచ్చిపోయిన 1000 మంది గల గుంపు బకలి నేట ఉదయం మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌పై దాడిజరిపింది. ఆ వ్యక్తి మరణానికి కారకులైన పోలీసువారిపై చర్యతీసుకోవాలని వారు కోరారు.

ఈ సమాచారం తెలిసిన వెంటనే ఉన్నత పోలీసు అధికారులు అక్కడికి ఉరుకునవెళ్ళి స్థానిక నాయకులతో కలసి చాకచక్యంగావ్యవహరించి రెచ్చిపోయిన గుంపులను శాంత పరచారు. పరిస్థితి విషమించకుండా అడ్డుపడ్డారు.

గతరాత్రి అప్పర్‌ధూల్‌పేట నివాసి ప్రిథ్వీసింగ్ (28) ను పోలీసులు బాగాకొట్టి మంగల్‌హాట్ ఠాణా సమీపంలోని ఒక రోడ్డుపై పారేయగా అతని మృతశరీరం అక్కడ కనుగొనబడింది అని పేర్కొనబడినట్లు పోలీసులు చెప్పినదానిని బట్టి తెలుస్తున్నది. కేసు నమోదు చేసి నేర విభాగం అధికారులు విచారణ ప్రారంభించారు.

ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపిన పలసిందిగా మొదటి తరగతి మాజిస్ట్రేటును కూడా అభ్యర్థించడం జరిగింది.

పోలీసులు ఒక జాబ్ గృహంపై దాడిచేసి ప్రిథ్వీసింగ్‌ను పట్టుకున్నారు. అతనిని వారు నిర్దాక్షిణ్యంగా కొట్టి రోడ్డుమీద విడిచిపెట్టారు. ఆస్పత్రిలో అతనిని స్థానికప్రజలు ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ అతడు మరణించినట్లు ప్రకటించడం జరిగింది.

దీనితో రెచ్చిపోయి పోలీసుఠాణాపై దాడి చేశారు. ప్రిథ్వీసింగ్ మరణానికి కారకులైన పోలీసులపై చర్యతీసుకోవాలని కోరారు. పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించడంతో రాజస్థాన్ సాయుధ పోలీసుదళాన్ని అధికారులు పిలిపించారు. గుంపు దీనిని చూచి మరీ రెచ్చిపోయి పోలీసులపై రాళ్ళ వినరడం ఆరంభించింది. పోలీసుఠాణాలోని పూలకుండీలు ఇతర సామగ్రి దెబ్బతిన్నాయి.

అదిస్థానిక పోలీసుకమీషనరు శ్రీ ఎం. ప్రతాపరెడ్డి వెంటనే అక్కడికివెళ్ళి పరిస్థితిని చక్కచ్యాంలో అదుపు చేశారు. నగర పరిషత్ సభ్యుడు శ్రీ టి. గోవిందసింగ్, నగర సభ్యుడు రెమ్మాతాలి ఆయనతో కలసి గుంపుకు రెచ్చిపోవద్దని కోరారు. ఆ సంఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు.

పోలీసుల అత్యాచారానికి నిరసనగా మంగల్‌హాట్, అప్పర్‌ధూల్‌పేట ప్రాంతాలలో దుకాణాలు, ఇతర సంస్థలుమూసివేయబడ్డాయి. పరిస్థితి విషమించకుండా చూచేందుకుపోలీసువారు తగిన ఏర్పాట్లుచేశారు. ఆ ప్రాంతంలో సాయుధ పోలీసులను కాపలా ఉంచారు. పోలీసు కాపలా దళాలు తిరుగుతున్నాయి.

డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. ఎస్. మూర్తి (శాంతిభద్రతలు) అదనపు డిప్యూటీ పోలీసుకమీషనర్ శ్రీ కే. ఎస్.రావూరావు, అసిస్టెంటు పోలీసుకమీషనరు శ్రీ టి. మల్లా రెడ్డి, (నేరనిరోధం) అక్కడికి వెళ్ళి విచారణ ప్రారంభించారు.

విచారణానంతరం వైద్య పరీక్షలుకు శవాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పంపడం జరిగింది. ఆ ప్రాంతంలో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఆగస్టు 24:

వెండి ధరలు

వెండి కిలో గ్రాం 702—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 7—10. కిలోలో సిల్వర్ కిలో గ్రాం 685—00.

బంగారం ధరలు

14 క్యారట్ల బంగారము 1 గ్రాం చిల్లరగా 21—50. నగల బంగారము 22 క్యారట్లు 1 గ్రాం చిల్లరగా 34—25. 24 క్యారట్ల అచ్చబంగారము 10 గ్రాములు 358—00.

వేరుశనగ నూనె

100 కిలోగ్రాముల లోకు ధర వనిమిల్ 720—00. అమ్మకమన్న అదనం. చిల్లర ధర కిలో 1 కి 8—00.

ఆముదం

100 కిలోగ్రాముల తెలుపుతూడు వనిమిల్ టోకుధర తెలుపలేదు. చిల్లర ధర 650.00 సేలం లోటస్ బ్రాండ్ 16.05 కిలో గ్రాం టిన్నుకి 104—00.

కొబ్బరినూనె

క్లిల్ ఎం. పి. మార్ టిన్నుకి 16—06 కిగ్రాం పి. 144—00 టిన్ 144—50

వేరుశనగ పిండి

69 కిలోగ్రాముల బస్తా డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ 105—00.

నువ్వుల నూనె

ఆగ్‌మార్క్ 17 కిలోగ్రా. 126—50
చిల్లర ధర కిలో కి. 8—25

పత్తి రకం

హాచ్‌మార్కెట్ ధర 343టు 344—00

ఆదోని వేరుశనగ, పత్తి మార్కెట్

ఆదోని, ఆగస్టు 23:

ఈ రోజు ఇక్కడి వేరుశనగ, పత్తి మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

వేరుశనగ నూనె	రు. 79—50
వేరుశనగ పిండి	రు. 15—70

యూనిట్ ట్రస్టు

బొంబాయి, ఆగస్టు 23:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఒకటికి అమ్మకం, కొనుగోలు ధరలు ఇలాఉండగలవు :

రు. 10—60, రు. 10—30.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 23:

నిత్య అక్టోబరు వాయిదా ధరలు:

ప్రారంభ ధర	83.00
ముగింపు ధర	83.00

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 23:

బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు ధరలు ఈ విధంగా వున్నాయి:—

బంగారము

నగలు	310—00
స్టాండర్డ్	349—00

వెండి

ఇటి	693—00

చౌక ఇళ్ల నిర్మాణానికి సత్వర పరిశోధన: గృహనిర్మాణశాఖకు శ్రీ ధర్ విజ్ఞప్తి

మీరు వ్యాపారము చేయదలచుకున్నారా?

మీకై మీరు ఒక వ్యాపారం ప్రారంభించడమంటే శ్రమతో కూడిన వ్యవహారం.

